RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 200 పేజీలు - 08 వెల - 02/- గురువారం 12 జూన్ 2025




## కాళేశ్వరంపై అసలు విషయాలు
# బయట పెడతా..

- తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను
- తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే
- తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**అక్షర వేదం/న్యూఢిల్లీ,జూన్11:** తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కుల గణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం

మిగతావి 2లో



## ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

- వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు
- అడ్లూరికి సంక్షేమం...శ్రీహరికి క్రీడలు, యువజనం

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్11:** తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలుకేటాయించారు. సిఎం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక,మైనింగ్ శాఖలు..

మిగతావి 2లో



## దేశంలో 7వేలకు పైగా
# కోవిడ్ కేసులు

- ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి
- అధికార వర్గాల సమాచారం

**అక్షర వేదం/న్యూఢిల్లీ,జూన్11:**దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసు లు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా

మిగతావి 2లో

## కేబినేట్ నిర్ణయం మేరకే
# కాళేశ్వరం

- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్11:** క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది.

మిగతావి 2లో

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ
# పెద్ద స్కామ్‌లు

- ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
- కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
- ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి




**అక్షర వేదం/ములుగు,జూన్11:** గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర

మిగతావి 2లో




## కాళేశ్వరంతో కరువును
# తరిమిన నేత

- తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు
- ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేడు:కెటిఆర్



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్11:** కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు

మిగతావి 2లో

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న
# బిఆర్ఎస్

- గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం దుర్మార్గం
- అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు: శ్రీధర్ బాబు



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్11:** తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా భారాస కుట్రలు చేస్తోందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరక్కుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచన అని మండి పడ్డారు. గద్వాలలో ఇథనాల్ కంపెనీని అడ్డుకోవడం వెనక బిఆర్ఎస్ ఉందన్నారు. 2025-26 నాటికి పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలపా లని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

మిగతావి 2లో

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో కేంద్రం నిర్ణయం మేరకే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటవుతోంది. భూములను పరిశ్రమ యాజమాన్యమే కొనుగోలు చేసింది. నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభమైతే యువతకు ఉద్యోగాలు వచ్చి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. భారాస మాత్రం రాజకీయ ఎజెండాతో ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకుంటోంది. గత ఓటమి నుంచి భారాస గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని శ్రీధర్‌బాబు అన్నారు. ఇకపోతే ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ.3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించాం. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భారాస కలవరపడుతోంది. పరిశ్రమల ఏర్పాటు-కు ఆటంకాలు సృష్టిస్తూ భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకోదని మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా హెచ్చరించారు. యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## కెసిఆర్ నిబద్ధ రాజకీయ నేత: హరీష్ రావు

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్11:**తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.

## తెలంగాణ టెట్ అర్హత పరీక్ష హాల్‌టిక్కెట్లు విడుదల

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్11:** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అధికారులు బుధవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచారు. అభ్యర్థులు జర్నల్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి హాల్‌టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి. జూన్ 18, 19, 24 (మొదటి షిఫ్టు), 28, 29, 30 తేదీల్లో పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జూన్ 20, 23, 24 (రెండో షిఫ్టు), 27 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 30 తేదీ వరకు -టె-ట్‌కు దరఖాస్తులు ఆహ్వానించగా 1.83లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది దరఖాస్తు చేసుకోగా.. రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లు- అధికారులు పేర్కొన్నారు.

## పసిడి పతకాలు పట్టిన అమ్మాయిలు

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్11:**హైదరాబాద్ జేఎన్‌టీ-యూ కాన్వకేషన్‌లో ఇద్దరు విద్యార్థినులు బంగారు పతకాలు సాధించారు. సంగారెడ్డికి చెందిన నవ్య కంప్యూటర్ సైన్స్‌లో, మంచిర్యాలకు చెందిన సుప్రియ సివిల్ ఇంజినీరింగ్‌లో ప్రతిభ చూపి 8 పసిడి పతకాలను కైవసం చేసుకున్నారు. ఒకరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా.. మరొకరు ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగాలు సాధించారు. ఎంచుకున్న రంగాల్లో ముందుకు సాగుతామని ఈ యువ ఇంజినీర్స్ తెలిపారు.

## కారును ఢీకొన్న బస్సు

### - ముగ్గురు వ్యక్తుల మృతి

**అక్షర వేదం/రంగారెడ్డి,జూన్11:**రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నాగార్జునసాగర్ రహదారిపై కారును బస్సు ఢీకొట్టిన ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను మహబూబ్‌నగర్‌కు చెందిన సాయితేజ, పవన్, రాఘవేంద్రగా గుర్తించారు. వీరంతా ఉద్యోగాలు చేస్తూ హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. మంగళవారం ఏడుగురు స్నేహితులు నాగార్జునసాగర్ పరిధిలోని వైజాగ్ కాలనీకి విహారానికి వెళ్లారు. అర్ధరాత్రి తిరుగు ప్రయాణంలో మాల్ వద్ద వీరి కారును బస్సు ఢీకొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే వాకాటి శ్రీహరికి పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు- సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్టానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్‌ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్‌ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్దిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్11:**తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ మేరకు నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపి-కై-న అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది. గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. బుధవారం విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపి-కై-న అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా.కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.



## మేఘున్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**అక్షర వేదం/వనపర్తి:**వనపర్తి జిల్లా కేంద్రంలోగాంధీ చౌక్ 2 వ వార్డుకు చెందిన సదుర్ల హేమంత్ కుటుంబానికి 5000 రూ.లు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి బుధవారం సదుర్గ హేమంత్ మరణించడం జరిగింది స్థానిక నాయకులు రంజిత్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి వారి ఇంటి దగ్గరికి వెళ్లి మరణించిన సదుర్ల హేమంత్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి రవి చుక్కయ్య శెట్టి మధు నవీన్ తదితరులు హాజరయ్యారు.

## అలంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**అక్షర వేదం/వనపర్తి:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్నరాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి . అమ్మవారికి చిన్నారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామేయర్ , ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ ,జిల్లా కలెక్టర్ ఎం. సంతోష్ , వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ ,దేవాలయ కమిటీ చైర్మెన్ నాగేశ్వర్ రెడ్డి దేవాలయం కమిటీ సభ్యులు ,ప్రభుత్వ అధికారులు ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 11:** నూతనంగా తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కు మార్ ను కలిసి శుభాకాంక్షలు తె లిపారు.మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు కుతుబు ద్దీన్ పాషా ఈ సందర్భంగా కుతు బుద్దీన్ పాషా మాట్లాడుతూ ప్రజల కొరకు అ హర్నిశలు పనిచేస్తున్న టువంటి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి మంత్రి పదవి రావడం ఎంతో సం తోషాన్ని ఇచ్చిందని,జగిత్యాల జి ల్లాకు మంత్రి పదవి ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి , ప్ర దేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మ హేష్ కుమార్ గౌడ్,మాజీ శాసనస భ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి, టిపి సిసిడెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రా వు కి ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వాకిటి శ్రీహరినీ కలిసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో నూతనంగా రాష్ట్ర మంత్రి వర్యులుగా బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ మక్తల్ నియోజకవర్గ,ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మక్తల్,లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, మర్యాద పూర్వకంగా కలిసి నోటు పుస్తకాలు బహుకరించి సన్మానించారువీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,భాస్కర్ యాదవ్, వెంకటస్వామి గౌడ్ ఎల్లప్ప పులిపాటి వెంకటేష్ డి.ఆర్.శ్రీధర్,తదితరులు ఉన్నారు.

## విద్యా సంవత్సరం,ప్రారంభం నుంచే అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలి: డి.కె.స్నిగ్ధా రెడ్డి



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ఏరియాలో,బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొ,నీ బిజెపి జిల్లా ఇన్చార్జి డికె.స్నిగ్ధా రెడ్డి హాజరై మాట్లాడుతూ .కెటిదొడ్డి,గట్టు మండలంలో విద్యార్థుల సంఖ్య అనుగుణంగా టీచర్లు లేరని విద్యార్థుల సంఖ్యను బట్టి 74 మంది ఉపాధ్యాయులు అవసరమని ఇప్పుడున్న విద్యార్థులకు అత్యవసరమని అన్నారు.కేడిదొడ్డి మండలంలో మొత్తం 36 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు,గట్టు మండలంలో 46 పాఠశాలలు ఉన్నాయి.విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులు నియమించాలని వెంటనే జిల్లా విద్యాధికారి చర్యలు తీసుకొని ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,జిల్లా ఉపాధ్యక్షుడు కే.కే.రెడ్డి,అలంపూర్ బాగుంట రాజగోపాల్ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు ఉన్నారు.

## సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కరించాలి: గంట సత్యనారాయణ రెడ్డి



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్11:** తెలంగాణ ఉద్యమంలోసింగరేణి కార్మికులు 48రోజులు సకల జనుల సమ్మెతో తెలంగాణ రాష్ట్రా ఏర్పాటులో ముఖ్యభూమిక పోశించారు. తెలంగాణ వచ్చాక కూడా వారి సమస్యలు ఇప్పటికి పరిష్కారం కాలేదని సింగరేణి పరిరక్షణ సమితి అధ్యక్షులు గంటా సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ...సింగరేణి ప్రాంత మనుగడకి, సింగరేణి సంస్థ అభివృద్ధికి, సింగరేణి కార్మికుల కోసం సింగరేణి ప్రాంత బిడ్డగా నా వంతు పాటుపడుతానని అన్నారు. ముఖ్యంగా మారుపేర్ల సమస్య పరిష్కారం చేయడానికి, పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాల పరిష్కారం కోసం, కార్మికుల పిల్లలకు ఉద్యోగంలు కల్పిచి వారికి బతుకునివ్వాలని సింగరేణి యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని గంట డిమాండ్ చేశారు. 30 సంవత్సరాలకు పైగా సింగరేణి కార్మికులు కష్టపడి పనిచేసి అనారోగ్యం కారణలతో మెడికల్ అన్ ఫిట్ అయ్యాక తన కొడుకు, కుమార్తె, అల్లుడుకి ఉద్యోగం వస్తది. సింగరేణి కార్మికుల కుటుంబాలకు, కార్మిక పిల్లలకు ఉద్యోగం ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం వారి జీవితాలతో ఆటలాడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య తేలేత్తకుండా న్యాయపరమైన సూచనలు తీసుకోని సత్వరమే ఈ సమస్యను ఎలాగైనా పరిష్కారించాలన్నారు. అలాగే కాంట్రాక్టు కార్మికుల కోసం కార్పొరేషన్ బోర్డు ఏర్పాటు చేయాలని, సింగరేణి ప్రాంత మంత్రులతో, మాట్లాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికీ తీసుకపోయి ఈ సమస్య పరిస్కారం కోసం, సింగరేణి సంస్థ మనుగడ కోసం తెలంగాణ సింగరేణి పరిరక్షణ సమితి కృషి చెస్తుందని అధ్యక్షులు గంటా సత్యనారాయణ రెడ్డి వెల్లడించారు. ఆయన తో పాటు నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

## జిల్లా వ్యాప్తంగా యాదవులందరిని ఏకం చేస్తాం

- యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 11:** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవులందరిని ఏకం చేస్తామని తద్వార యాదవులకు న్యాయంగా రావాల్సిన హక్కులు సాధించుకుం దామనియాదవ సంఘం అడహాక్ క మిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. ఇబ్రహీం పట్నం మండలం ఎర్ధండి-కే శాపూర్ గ్రామ యాదవ సంఘ భవనం లో జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తొట్ల చిన్నయ్య యాదవ్, మ్యాదరవేని రామంజనేయులు యాద వ్, అంకం శంకర్ యాదవ్,గుండెల నాగే ష్ యాదవ్ లతో కలిసి పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్య ల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర వి షయాలు చర్చించారు.అనంతరం ఎర్ధం డి-కేశాపూర్ గ్రామాల యాదవ సంఘ స భ్యులు మొత్తం 31 మంది సభ్యత్వం తీ సుకోగ వారికి ఇంచార్జిలతో కలిసి సభ్య త్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ఈ కార్యక్రమం లో ఎర్ధండి -, కేశాపూర్ సంఘ పెద్ద మ నుషులు ధ్యానవేణి అనిల్, రెబ్బాస్ ర మేష్,అంగ గంగ మల్లయ్య, నూకల శేఖ ర్, రెబ్బాస్ గంగాధర్ ధ్యానవేణి రామాం జనేయులు స భ్యులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలి

- బాలల హక్కుల పరిరక్షణ కమిటీ,ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లితండ్రుల ప్రదర్శన కార్యక్రమానికి హాజరైన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి,బాసు హనుమంతు నాయుడు



**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి జూన్ 11:** గద్వాల నియోజకవర్గంలోని ముఖ్యంగా గట్టు,కె.టీ.దొడ్డి మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని,బాసు హనుమంతు నాయుడు,డిమాండ్ చేశారు.నేడు బాలల హక్కుల పరి రక్షణ కమిటీ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు నిర్వహించిన తల్లితండ్రుల ప్రదర్శన కార్యక్రమానికి బాసు హనుమంతు నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గట్టు మండలంలోని మొత్తం 46 పాఠశాలలు మరియు కేటిదొడ్డి మండలంలోని 36 పాఠశాలలు ఉంటే అందులో ఉపాధ్యాయులు మాత్రం గట్టు మండలంలో 176 పోస్టులు శాంక్షన్ అయితే 142,పని చేస్తున్నారని అన్నారు.మరియు కె.టీ.దొడ్డి మండల్లోని 16 ప్రభుత్వ పాఠశాలలకు 107 శాంక్షన్ అయితే 100 ఉపాధ్యాయులు మాత్రమే భర్తీ చేశారని, అని అన్నారు.ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మొత్తం కలిపి ఒకరు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు.వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా అధికార యంత్రం చర్యలు తీసుకొని ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు,ఆతుకూరి రెహమాన్,నూర్ పాషా,డి.శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,కురవ పల్లయ్య,రాజు నాయుడు ఆంజనేయులు,మద్దిలేటి,శ్రీ రాములు,ఎండి.మాజ్, సామెలు,వెంకటేష్,కామేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ

- చేసిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురాభి



**అక్షర వేదం/వనపర్తి:**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని వనపర్తి మున్సిపాలిటీ, వనపర్తి మండలం లబ్ధిదారులకు పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూగత పాలకులు పేద ప్రజల సమస్యలను పట్టించుకోలేదని ఈ ప్రజా పాలనలో పేద ప్రజల సమస్యలే పరిష్కారం దిశగా ముందుకు వెళుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు ఇల్లా పట్టాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఇల్లు నిర్మించిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లలోనే మీ ఆహ్వానం మేరకు మన ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యంతో మీ ఇంట్లోనే భోజనం చేసి వస్తానని హామీ ఇచ్చారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని పేద ప్రజలను మోసం చేశారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ఇల్లు లేని ప్రతి బీద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు ఇందిరమ్మ లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కక్ష,సాధింపుల రేవంత్‌కు ప్రజా కోర్టులో శిక్ష తప్పదు... కెసిఆర్‌కి నోటీసులు కాంగ్రెస్ కుట్రే....

- బి.ఆర్.ఎస్.వి.రాష్ట్ర నాయకులు,జోగులాంబ గద్వాల జిల్లా కో,ఆర్డినేటర్ కురువ పల్లయ్య



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన ఉద్యమ యోధుడు కేసీఆర్,కి ఇన్ని వేధింపులా.నేడు గద్వాల జిల్లా కేంద్రంలోని స్మృతి వనంలో నిర్వహించిన సమావేశంలో, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ, రాజకీయంగా కెసిఆర్‌ను ఎదుర్కొనే దమ్ము లేకనే లోపాలు లేని కాలేశ్వరం ప్రాజెక్టుపై విషం కక్కుతూ నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ కుట్ర,లో భాగమేనని అన్నారు.కేసీఆర్,ను విచారణకు పిలవడానికి తెలంగాణ ప్రజలు బ్లాక్,డే పరిగణిస్తున్నారని అన్నారు.కేసుల విచారణకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ఉద్యమ నేత కేసిఆర్,తో పెట్టుకున్నోళు ళ్ల ఎవరైనా మట్టి కొట్టుకపోతారని హెచ్చరించారు. గద్దెనిక్కిన తొలి రోజు నుంచే కక్ష్య సాధింపుల పర్వానికి తెర లేపిన సీఎం.రేవంత్ రెడ్డి,కి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని అన్నారు.తనవి బిజెపి,టిడిపి,మూలాలని రేవంత్ స్వయంగా చెప్పుకోవడం సిగ్గుచేటు అని గుర్తు చేశారు.రేవంత్ చదివిన మోది,చంద్రబాబు స్కూల్లకు చీటింగ్ తప్ప రేటింగ్ లేదని ఏద్దేవా చేశారు.పేమెంట్ కోటలో రాహుల్ గాంధీ వద్ద ముఖ్యమంత్రి ఉద్యోగం సంపాదించుకొని తెలంగాణను దోపిడీ చేస్తూ ఢిల్లీకి డబ్బులు మోస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధిష్టానానికి తన అసలు రంగు తెలియడంతో పదవిని కాపాడుకునేందుకు రాహుల్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో ఉద్యోగ నియామకలలో విఫలం కావడం వల్లే 45 సార్లు ఢిల్లీకి చెక్కర్లు కొట్టిన,రాహుల్ గాంధీ ఏపైంట్మెంట్,ఇవ్వడం లేదని అని చేశారు.మొన్నటి వరకు విద్యుత్,పై కమిషన్ వేసి కేసీఆర్ ను,ఫార్ములా వన్ విచారణ పేరిట కేటీఆర్,ను అదే విధంగా బీఆర్ఎస్ నాయకులను ఏ,అవకాశం దొరికినా కక్ష సాధింపులతో ఇబ్బందులు పెట్టాలని,కాంగ్రెస్ పార్టీ చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.18 నెలలకి కాంగ్రెస్ పరిపాలన తెలంగాణకు శాపమని ప్రజలందరూ అనుకుంటున్నారని అన్నారు.పక్క 420 రేవంత్ రెడ్డి 6 గ్యారంటీ,లు ఇచ్చి అర గ్యారంటీని అమలు చేయలేని చేతకాని దద్దమ్మ అని మండిపడ్డారు.కేసీఆర్ కి నోటీసులు ఇస్తే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నోటీసులు ఇచ్చినట్లే అని అన్నారు.ఈ రాష్ట్రంలో ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే ఈ రాష్ట్రానికి శ్రీరామ రక్షా అని అన్నారు.ఇటువంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలను కుట్రపూరితమైన రాజకీయాలను బంద్ చేయాలి లేని పక్షంలో ప్రజలు తొందరలోనే రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. నాయకులు పరుశురాముడు, మాధవ్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల భద్రతపై నిఘా వ్యవస్థ: ఏసిపి

● ప్రభుత్వ, సింగరేణి ఏరియా హాస్పిటల్ లలో భద్రతా చర్యలపై ఏసిపి తనిఖీలు చేపట్టారు ● సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు తెలియచేయాలి: గోదావరిఖని ఏసిపి ఎం రమేష్





అక్షరవేదం/గోదావరిఖని: జూన్11: గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్ లో భద్రత చర్యలలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు, పనితీరు, భద్రత సిబ్బంది పనితీరు హాస్పిటల్ ల లోని వార్డ్స్, పరిసరాలను బుధవారం గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తో కలిసి సందర్శించి, పరిసరాలను పరిశీలించి భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. ఇటీవల ఆసుపత్రి సిబ్బందిపై దాడి జరిగిన సంఘటనల గురించి రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో ఆసుపత్రుల నుండి పిల్లల కిడ్నాప్ ల గురించి మొదలైన విషయాలపై చర్చించారు. హాస్పిటల్ అధికారులతో సూపరడెంట్స్ తో ఏసీపి మాట్లాడుతూ... ప్రభుత్వ, సింగరేణి ఆసుపత్రికి వివిధ ఆరోగ్య సమస్యలతో ఇతర కారణాలతో చాలామంది వస్తుంటారు. అదేవిదంగా కొంతమంది అనుమానస్పదంగా హాస్పిటల్ ప్రాంతాలలో తిరుగుతుంటారు. ముందస్తు భద్రత, రక్షణ లో భాగంగా ఆస్పత్రి తప్పనిసరిగా సిసి ఎంట్రన్స్, ఎగ్జిట్ మెయిన్ రోడ్లపై, ఆస్పత్రి ఎంట్రెన్స్ వద్ద అదేవిదంగా ఎమర్జెన్సీ వార్డ్, చిల్డ్రన్ వార్డ్, మెటర్నటీ వార్డ్, క్యాజువల్ వార్డ్ లలో, వార్డ్స్ ఎంట్రెన్స్, ఎగ్జిట్ ప్రాంతాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుత కెమెరాలు పనితీరు ను ఎప్పటికప్పుడు చూడాలి. పని చేయని వాటిని మెయింటైన్స్ చెక్ చేసి పనిచేసే విధంగా చూడాలని సూచించారు. హాస్పిటల్ లోని ప్రాంతాలు పూర్తి స్థాయిలో కవర్ అయ్యే విధంగా నిఘా నీడలో ఉండే విధంగా హై రెజల్యూషన్ కలిగిన కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటి పనితీరుపై పూర్తి స్థాయి పర్యవేక్షణ ఉండాలని సూచించారు. హాస్పటల్ సెక్యూరిటీ సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు హాస్పటల్ పరిసరాలలో జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ల ఆర్ ఎం ఓ లు, సూపరిండెంట్స్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదు: మందమర్రి ఎస్సై రాజశేఖర్



అక్షర వేదం/మందమర్రి జూన్ 11: మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. మందమర్రి ఎస్సై మాట్లాడుతూ... రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్ బుక్,ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.సోషల్ మీడియాలో ఇతరులు పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసేవారు గమనించి చేయాలని సూచించారు.

# రైతుల సంక్షేమ కోసం నిరంతరం కృషి

● ఏరువాక పున్నమి పురస్కరించుకొని తోరణం లాగే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి జూన్ 11: నేడు గద్వాల జిల్లా కేంద్రంలోని 32 వ వార్డ్,లో నాయకులు ధర్మ నాయుడు ఆధ్వర్యంలో ఏరువాక పున్నమి పండుగ పురస్కరించుకొని తోరణం లాగే కార్యక్రమాన్ని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే ముందుగా,బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి తోరణం లాగడం జరిగింది. ఎమ్మెల్యే,కి పుష్ప గుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికిన వార్డ్ ప్రజలు ఎమ్మెల్యే,మాట్లాడుతూ.గద్వాల నియోజకవర్గం ప్రజలందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆనవాయితీగా చింతలపేట,లో తోరణం లాగే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.సకాలంలో వర్షాలు బాగాపడి రైతులకు రెండు పంటలకు నీళ్లు అందించే విధంగా రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వం,కొనుగోలు చేసి రైతు ఆర్థికంగా ఎదగాలని కోరారు.అదే విధంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిన్ను నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ పూడూరు కృష్ణ,నాగిరెడ్డి,నరహరి శ్రీనివాసులు , సుధాకర్,రిజ్వాన్,తుమ్మల నరసింహులు నాయకులు రామాంజనేయులు,గంట రమేష్, దౌలన్న,లక్ష్మన్న,సంగాల నరసింహులు గాంధీ నర్సింహులు గువ్వల గోపాల్ మోహన్ యాదవ్,రాజు,మౌలానా రైతులు,నాయకలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్స్ కాలేజీలో పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమీష నర్

● ఒక మార్పు - అభివృద్ధికి మలుపు

అక్షర వేదం/కోరుట్ల జూన్ 11: 100 రోజుల ప్రణాళికలో భాగంగా మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పట్టణంలోని ప్రభుత్వ ఉ న్నత పాఠశాల మరియు జూనియ ర్ కాలేజీ రేపటినుండి స్కూల్స్ రీ ఓపెన్ అవుతున్నందున స్కూల్ లోపల బయట పారిశుద్ధ్య పనులు చేపట్టడాన్ని పరిశీలించారు.ఈ సం దర్భంగా మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మాట్లాడుతూ పట్టణంలో ని జూనియర్ కాలేజీలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపినారు.త్రాగునీరు టాయిలెట్స్ వంట రూము పరిశీలించడం జరి గిందని తెలిపినారు.స్కూల్ ఆవర ణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్కూల్ యాజమా న్యానికి విన్నవించారు స్టూడెంట్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపినారు ఈ కార్యక్ర మంలో డి ఈ నాగేశ్వరరావు,ఏ ఈ తిరుపతి, ఏన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,స్కూల్ యజమా న్యం,పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొ న్నారు

## రైతులకు సబ్సిడీపై జీలుగా విత్తనాల పంపిణీ



అక్షర వేదం/భీమారం జూన్ 11: మంచిర్యాల జిల్లా భీమారం మండలం లో వ్యవసాయ శాఖజీలుగు విత్తనాలను పంపిణీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి % + % . కల్పన11/06/2025పచ్చి రొట్ట భూసారం పెంచడంలో దిట్ట మండలంలో సబ్సిడీ పై అందుబాటు లో 100 క్వింటాళ్ల జీలుగా విత్తనాలు వానాకాలం 2025 సీజన్ కు గాను రాయితీ పై జీలుగ విత్తనాలు 100 క్వింటాల్లు మండలంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం భీమారం నందు విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల జిల్లా వ్యవసాయ అధికారి %+%. కల్పన పత్రికా ముఖంగా తెలియచేయడం జరిగింది. ఇట్టి పచ్చి రొట్ట జీలుగా విత్తనాలు కిలోకు మొత్తం ధర రూ.142.50, ప్రభుత్వ రాయితీ 71.25, రైతు వాట రూ. 71.25 ఉంటుంది. ఎకరానికి 12 కిలోల చొప్పున ఒక బస్తా(30%న్స్తం%) రెండున్నర ఎకరాలకు సరిపోతుంది. వరి పంట వేసే రైతులు తప్పనిసరిగా ఈ పచ్చి రొట్ట విత్తనాలు తోలకరిలో దుక్కి దున్ని చల్లుకొని 45 రోజుల తర్వాత పూత దశలో భూమిలో కలియదున్నుకొన్నచో భూమి సారవంతం కావడమే కాక పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. ఇట్టి జీలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ పుస్తకం,ఈ ఆధార్ కార్డ్ ప్రతితో రైతు వేదిక లో సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.ఒక బస్తా (30కిలోల) జీలుగ విత్తనాలు 2137.50 రూపాయలు

# హీరో నానీతో ఐటీసీ ఆశీర్వాద్ మసాలా క్యాంపైన్ ప్రారంభం

వరంగల్, జూన్ 11 (అక్షర వేదం) : ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల్లో ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నేచురల్ స్టార్ నాని ఎంపికైన తరువాత, బ్రాండ్ ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ, సినిమాటిక్ మాయాజాలం, వినియోగదారులు పాల్గొనడాన్ని ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఒక చోట చేర్చే ఆకర్షణీయమైన డిజిటల్ అనుభవాన్ని అందిస్తోందని తెలిపారు. ఈ విలక్షణమైన ఏఐ మద్దతు గల అనుభవం, వాట్సాప్ బాట్ ద్వారా నెరవేర్చబడిందని, తెలుగు సినిమా నేచురల్ స్టార్ నానీతో పాటు తమను తాము ప్రదర్శించుకునే వ్యక్తిగత మూవీ పోస్టర్స్ ను సృష్టించడం ద్వారా ప్రాచుర్యంలోకి అడుగు పెట్టవలసిందిగా వినియోగదారులను ఆహ్వానిస్తోందన్నారు. ఇప్పుడు లైవ్ లో ఉన్న ఇంటరాక్టివ్ కాంపైన్, రోజూవారీ సూపర్ స్టార్, గృహిణిని తమ సొంత బ్లాక్ బస్టర్ క్షణంలో నానీ యొక్క తోటి స్టార్ గా మార్చడం ద్వారా వారిని సంబరం చేయడానికి రూపొందించ బడిందన్నారు. ఈ వినూత్నమైన డిజిటల్ విస్తరణ కాంపైన్, 'దమ్ము మీదే, స్టార్ మీరే' పై ఇతివృత్తం రూపొందించ బడిందన్నారు. బ్రాండ్ ఇప్పుడు తమ వినియోగదారులపై దృష్టి కేంద్రీకరించిందన్నారు. తమ సొంత వ్యక్తిగత మూవీ పోస్టర్ లో నానీతో సహ నటుడుగా మారే అవకశాన్ని వారికి ఇస్తోందన్నారు. ఉపయోగించడానికి సులభమైన ఏఐ మద్దతు గల వాట్సాప్ బాట్ ద్వారా, ప్రణయం, హాస్యం, థ్రిల్లర్, మరియు యాక్షన్ వంటి ప్రసిద్ధి చెందిన శైలుల ద్వారా అనుగుణమైన మూవీ పోస్టర్లను వినియోగదారులు తయారు చేయవచ్చని, సినిమా స్టైల్ మాయాజాలాన్ని ప్రతి కుటుంబంలోకి తీసుకురావచ్చన్నారు.








## అమ్మ మాట అంగన్వాడి బాట

అక్షర వేదం/కోరుట్ల జూన్ 11: మెట్ పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల అంగన్వాడి సెంటర్ కా శిబాగు,ఇందిరా నగర్, ముస్లింపుర సెంటర్లో మెట్ పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సి డిపిఓ మనేమ్మ ఆదే శానుసారం అంగన్వాడి సెంటర్లలో బుధవారం అమ్మ మాట అంగన్వా డి బాట కార్యక్రమంలో భాగంగా త ల్లులు పిల్లలతో కాలనీలలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్స రాల పిల్లలను అంగన్వాడి సెంటర్ లకు తీసుకురావాలని తల్లులకు అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ అవగాహన కార్యక్రమం నిర్వహించారు అంగన్వాడీ అలంకరణ , పిల్లలకు ఎగ్ బిర్యానీ అంగ న్వాడి సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగ న్వాడి సూపర్వైజర్ ప్రతిభ, అంగ న్వాడి టీచర్లు అనురాధ, విజయ లక్ష్మి, సంగీత, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## టీపీసీసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నవాబ్ ముజాహిద్ ఆలాం ఖాన్ నియామకం



హైదరాబాద్, జూన్ 11 (అక్షర వేదం) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నాయకులు నవాబ్ముజాహిద్ ఆలం ఖాన్ను నియమితుల య్యారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన సీఎం ఎ.రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడం ప్రసాద్ కుమార్, తెలంగాణకు ఏఐసీసీ ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ముజాహిద్ ఆలం ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పజెప్పిన బాధ్యత లను నిర్వర్తిస్తూ తెలంగాణలో కాంగ్రెస్ను మరింత బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చా రు. కాంగ్రెస్లో క్రియాశీల సభ్యుడిగా అంకితభా వంతో చేవ చేస్తూ పార్టీ కార్యకలాపాలలో నిరంతరం ముందం జలో ఉండే ముజాహిద్ ఆలం ఖాన్ను సేవలను పార్టీ గుర్తించ డం పట్ల పరువు పలువురు సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## అన్నా వదినల ఆశీర్వాదం తీసుకున్న నూతన మంత్రి

అక్షర వేదం/చెన్నూరు 11: తెలంగాణ ప్రభుత్వంలో 8 జూన్ 2025న క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఈరోజు 11-06-2025న బెల్లంపల్లి నియోజకవర్గ గడ్డం వినోద్ వెంకటస్వామి దంపతుల నివాసంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.





## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కొలుపు

**అక్షర వేదం/ధర్మారం:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పైడి చింతలపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా గౌడ కులస్తుల కుల దైవం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కొలుపు నిర్వహించారు చివరి రోజు బుధవారం పట్నాలు వేసి అంగరంగ వైభవంగా నిర్వహించారు ఒగ్గు కళాకారులు నెత్తిన బోనం ఎత్తుకొని రేణుక ఎల్లమ్మ జీవిత చరిత్రను స్మరిస్తూ బోనం సమర్పించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## మీ సేవా కేంద్రాల పారదర్శకమైన సేవలు అందించాలి: ఈడీఎం శ్రీకాంత్



**అక్షర వేదం/చిట్యాల, జూన్ 11 :** బుధవారం చిట్యాల మండలంలో మీ సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవలు, సౌకర్యాలను పరిశీలించారు. మీ సేవా కేంద్రాల నిర్వాహకులు సమయ పాలన పాటించాలని, మీ సేవా కేంద్రాల అందించే సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన రుసుము మాత్రమే తీసుకోవాలని, సూచించారు. ప్రజలకు ఏవైనా సమస్యలున్నట్లయితే సంబంధిత అధికారులకు తెలియచేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాలు ప్రధాన విధి అని అన్నారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించిన ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాలకు సేవల కోసం వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## మేడిగడ్డ ఘటనలో బాధిత కుటుంబాలను పరామర్శ



**అక్షర వేదం/మహాదేవ్ పూర్, జూన్ 11:** మేడిగడ్డ బ్యారేజ్ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఈ రోజు వ్యక్తిగతంగా పరామర్శించారు.అంబటిపల్లి గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలతో కలసి మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, కుటుంబాలకు తన గాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు అండగ ఉండి ఆదుకుంటామని ప్రభుత్వం తన వ్యక్తిగతంగా అందుబాటులో ఉంటాను. న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటమన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని మంత్రి సురేఖకు వినతి

### - టీఎస్ టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్

**హైదరాబాద్, జూన్ 11 (అక్షర వేదం) :** వివిధ ప్రభుత్వ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ బుధవారం గాంధీ భవన్ లోని మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం అందజేసినట్లు తెలంగాణ స్కూల్స్, టెక్నీకల్ కాలేజెస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ తెలిపారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సమస్యల వినతి పత్రాన్ని ఆయా శాఖలకు పంపడం జరిగిందని తెలంగాణ స్కూల్స్, టెక్నీకల్ కాలేజెస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ తెలిపారు.



# స్కంద ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభం

- కాచవాణి సింగారంలో విలువలతో కూడిన విశాలమైన ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ అశోక్ రెడ్డి
- చదువుతోపాటు శారీరక మానసిక దేహదారుధ్యానికి విశాలమైన ఆటస్థలం,కరస్పాండెంట్ లోకేష్ రెడ్డి





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,జూన్ 11:** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలన్నదే మా ఉద్దేశమని అందులో భాగంగానే అత్యున్నత స్థాయి విలువలతో విశాలమైన స్థలంలో స్కంద ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేసినట్టు చైర్మన్ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిదిలోని కాచవాని సింగారం గ్రామంలో అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో నూతనంగా ఏర్పాటు చేసిన స్కంద ఇంటర్నేషనల్ స్కూల్ ను బుధవారం పాఠశాల చైర్మన్ వి.అశోక్ రెడ్డి,కరస్పాండెంట్ లోకేష్ రెడ్డి, డైరెక్టర్లు చంద్రశేఖర్,రాజ్ కుమార్,భూమేష్ యాదవులు కలిసి ప్రారంభించారు.వారు మీడియాతో మాట్లాడుతూ ఆహ్లాదమైన వాతావరణంలో సువిశాలమైన భవంతి నిర్మాణం చేయడం జరిగిందని, విద్యార్థులకు చదువుతోపాటు శారీరక మానసిక దేహదారుధ్యానికి విశాలమైన ఆటస్థలం, సువిశాలమైన తరగతి గదులు,నిపుణులైన అధ్యాపకులు,కంప్యూటర్ గదులు నిర్మాణం చేసినట్టు చెప్పారు.

# ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభాన్ని పండగల జరపాలి

- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ టిఎస్ దివాకర



**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 11 :** పాఠశాలలు పున ప్రారంభంపై ఆయన బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర మాట్లాడుతూ పండగ వాతావరణంలో పాఠశాల లను పునః ప్రారంభం కావాలని తెలిపారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలు. ప్రారంభం రోజునేవిద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫామ్స్ అందజేయాలన్నారు. విద్యార్థుల హాజరు నమోదును మొదటి రోజు నుంచే కచ్చితంగా నమోదులు చేయాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. పాఠశాలల పున ప్రారంభం అవుతున్నందున జూన్ 12 గురువారం అన్ని పాఠశాలల్లో పండగ వాతావరణం, సందడి ఉండాలని అన్నారు. పాఠశాలను పండగ వాతావరణంలో ప్రారంభించి విద్యార్థులను, తల్లిదండ్రులను ఆహ్వానించి వేడుకలా చేయాలని తెలిపారు. ప్రారంభం రోజున విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా చూడాలన్నారు. బడిబాటను పకడ్బందీగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, బడి బయటి పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. విద్యార్థుల నమోదును విద్యా శాఖ యాప్ లో నమోదులు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు నమోదును మొదటి రోజు నుంచే ఖచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల నమోదు గత సంవత్సరం కంటే పెరగాలని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. సన్న బియ్యంతో భోజనం అలాగే శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే బోధన అంశాలను, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, సౌకర్యాలు తెలియచేసి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల బృందం పర్యవేక్షణ

**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 11 :** జిల్లాలో రేగొండ మండలంలో 2024 బ్యాచ్ సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల బృందం సౌరభ్ శర్మ, సలోని ఛబ్రా, హర్ష చౌదరి, కెరోలిన్ చింగ్తియనమావి, కోయ్యాడ ప్రణయ్ కుమార్, బుధవారం మండలంలోని పాండవుల గుట్టలను సందర్శించి గుట్టలలోని కుంతి గుహలు, భీముని గుండు, ప్రాచీన కాలం నాటి రాతి పెంటింగ్స్ తిలకించారు. అనంతరం కెటికె ఓపెన్ కాస్ట్ 2ను సందర్శించి బ్లాస్టింగ్, ఓపెన్ కాస్ట్ లో బొగ్గు ఉత్పత్తిని పరిశీలించి అక్కడి నుండి కేటికె 5 ఇంక్లైన్ ఉపరితల బొగ్గు గని లోపలికి దిగి బొగ్గు తీయు విధానాన్ని పరిశీలించారు. అనంతరం కాళేశ్వరం వెళ్ళిపోయారుఈ పర్యటనలో పర్యావరణ పరిరక్షణ, పురావస్తు ప్రాముఖ్యత, పర్యాటక అభివృద్ధి అవకాశాలపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా అధికారులు పాండవులగుట్ట చరిత్రను తెలుసుకున్నారు.శిక్షణలో భాగంగా మన జిల్లాలో నేడు, రేపు రెండు రోజుల పాటు పర్యటించనున్నారు.తెలంగాణ దర్శన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సందర్శించనున్నారు.పాండవుల గుట్ట,సింగరేణి బొగ్గు గనులు (ఓపెన్ కాస్ట్ మరియు అండర్గ్రౌండ్), శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం, కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టులను సందర్శించనున్నారు.డా. కందుకూరి ఉషారాణి, కోర్సు డైరెక్టర్ మరియు వి. శ్రీనివాస్, నోడల్ అధికారులు శిక్షణ అధికారుల పర్యటనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేగొండ తహసీల్దార్ శ్వేతా తదితరులు పాల్గొన్నారు.



# ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని ఎద్దుల ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్

- కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్





**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి జూన్ 11:** గద్వాల పట్టణంలోని 8,వ వార్డ్ మాజీ కౌన్సిలర్ జయమ్మ కోటేష్ మరియు 23,వ వార్డ్ మాజీ కౌన్సిలర్ కబీర్ దాస్ అనిత డిటిడిసి నర్సింహులు అధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని ఎద్దుల ఊరేగింపు కార్యక్రమాన్నికి ముఖ్య అతిధులుగా,జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్.హాజరై బసవన్న,లకు పూజలు నిర్వహించి ప్రారంభించారు ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ,ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని రైతులు సంబరాలు చేసుకోవడం సంతోషంగా ఉందని,అదే విధంగా ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు పడి పంటలు,అధిక మొత్తంలో లాభాలు రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు భాస్కర్ యాదవ్,ఎల్లప్ప మహేష్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్ పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, పులిపాటి వెంకటేష్,ఆనంద్,రంజీత్ అరగిద్ద బాలకృష్ణ నాయుడు,జనార్ధన్ జయకృష్ణ,కౌసర్ బేగ్,దడవాయి నర్సింహులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయన కళ్ళు.. ఇద్దరికీ చూపు..!

- అనారోగ్యంతో లారీ డ్రైవర్ మృతి
- పుట్టెడు దుఃఖంలో కూడా తండ్రి నేత్రాలను దానం చేసిన కుటుంబం





**అక్షరవేదం/గోదావరిఖని:జూన్11:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఫైవింఇంక్లైన్ ఏరియాకు చెందిన దుబాసి శ్రీనివాస్(60) అనే లారీ డ్రైవర్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దుఃఖంలో కూడా ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు బుధవారం దానం చేసి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మృతుని నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు దానం చేశారు. ఐ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో సేకరించిన మృతుని నేత్రాలను హైదరాబాద్ కు తరలించారు. దుఃఖంలో కూడా మృతుడు శ్రీనివాస్ నేత్రాలను దానం చేసి ఇద్దరికి చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులను, బంధువులు, కాలనీవాసులు అభినందించారు. నేత్రదాత శ్రీనివాస్ భార్య శాంత, కొడుకు, కోడలు శివకుమార్ – భవాని, కూతురు, అల్లుడు మౌనిక – శ్రీనివాస్ ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి మేరుగు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి. మల్లికార్జున్, కార్యదర్శి ఎల్లప్ప తదితరులు అభినందించారు.

# అధికార కనుసన్నల్లో మట్టి మాఫియా

**అక్షర వేదం/మంథని:జూన్ 11:** మంథని మండలం సూరయ్య పల్లి,కాకర్లపల్లి గంగాపురి పరిధిలోని రెడ్డి చెరువులో మట్టి తవ్వకాలు అడ్డగోలుగా అధికార యంత్రాంగం కనుసన్నల్లో సాగుతున్నాయి. ఈ మట్టి మాఫియా పట్ల ప్రతిపక్ష పార్టీలు ప్రత్యక్ష ఆధారాలతో తెలియజేసిన అధికార యంత్రాంగంలో ఎటువంటి చలనం లేకపోవడం చూస్తే యంత్రాంగానికి ముడుపులు అందినవ లేకపోతే జవాబుదారితనం లేకపోవడమా అని ప్రజల్లో అంతు చిక్కని సందేహం.ఏదైనా మాట్లాడితే అనుమతులు ఉన్నాయంటూ సాగదీసే ప్రయత్నం చేస్తున్నారు.చెరువుల్లో మట్టి నిర్వహణను చేపట్టే వ్యక్తులు ప్రోసిడింగ్ లో ఉన్న పద్ధతి చెరువుల్లో పూడిక తీసే పద్ధతి చూస్తే ఏమాత్రం సంబంధం లేకుండా ఉంది.గత కొన్ని రోజులుగా పగలు,రాత్రి తేడా లేకుండా ఇష్టారాజ్యంగా కొన్నివేల లారీల్లో మట్టిని యదేచ్చగా తరలిస్తూ డబ్బులు అర్జిస్తున్నారు.కొన్ని వందల లారీలు మట్టి ట్రిప్పులతో నిరంతరం రోడ్లపై తిరుగుతూ ప్రమాదకరంగా మారిందని స్థానికులు మట్టి లారీలను అడ్డుకున్నారు. దీంతో అధికారులు రంగంలోకి దిగి లారీలను అదుపు చేసినట్లు పరిశీలించడం గమనార్హం.అధికారుల చర్యలు ఎటువంటి పట్టింపు లేకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతు ఇష్టానుసారం నిబంధనలు తుంగలో త్రొక్కి చట్ట విరుద్ధంగా ఎటువంటి సమయపాలన లేకుండా అడ్డగోలుగా మట్టిని తోడేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మట్టి దోపిడి పట్ల రెవెన్యూ యంత్రాంగం,కలెక్టర్ స్పందించి ఈ మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయాలని చుట్టుప్రక్క గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# 11 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం సుపరిపాలన, సామాజిక ఉన్నతే లక్ష్యంగా పరిపాలిస్తుంది

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య
- మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

**అక్షర వేదం/బయ్యారం,జూన్ 11:** కాలుష్యరహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య, జిల్లా మాజీ అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.బయ్యారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మండల కమిటీ సమావేశం లో పాల్గొని ప్రసంగిస్తూ 11 ఏళ్ల బిజెపి మోడీ పాలనలో దేశం ప్రపంచ స్థాయిలో ఆర్థికంగా నాలుగో స్థానం సాధించిందని, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరించిందని ,ఎన్?డీఏ ప్రభుత్వం సుపరిపాలన, పరివర్తనపై పూర్తిస్థాయిలో దృష్టిసారించామని అన్నారు.ఎన్?డీఏ 11 ఏళ్ల ప్రస్థానంలో ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకిత భావాలకు ఒక 'స్వర్ణయుగం' అని యాప సీతయ్య పేర్కొన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ పాలనలో భారత్? అభివృద్ధి, దేశ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడం ద్వారా భారత్ ను ప్రతి



రంగంలో నంబర్?-1గా మార్చే ప్రయాణం కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. "నాయకత్వం స్పష్టంగా ఉన్నప్పుడు, సంకల్పం దృఢంగా ఉన్నప్పుడు, ప్రజాసేవ చేయాలనే ఉద్దేశం ఉన్నప్పుడు- సేవ, భద్రత, సుపరిపాలనలో కొత్త రికార్డులు సృష్టించబడతాని మోదీ ప్రభుత్వం నిరూపించిందని అన్నారు.మోదీ జాతీయ భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నారు. దేశంలో నక్సలిజం చివరి దశలో ఉంది.నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించపడుతుందని అన్నారు.ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ సవరణ బిల్లు, మహిళా బిల్లు, పెద్ద నోట్ల రద్దు ఎన్?డీఏ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలని తెలిపారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లైనా సందర్భంగా నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులు సబ్‌కా సాత్-సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్-సబ్‌కా ప్రయాస్ అనే నినాదం తో గత 11 ఏళ్లుగా ముందుకు సాగుతున్నామని, రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.అనంతరం మొక్కలు నాటారు. వాతావరణ కాలుష్యం పెరిగి,చెట్లను ఇష్టారాజ్యంగా నరికివేస్తూ వినాశనానికి ఒడిగడుతున్నారని.ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటడంతోపాటు సంరక్షించుకునే బాధ్యతను సైతం తీసుకోవాల న్నారు. మండల కార్యదర్శులు తుమ్మల శ్రీనివాస్ రావు,ఊకె రామ్మూర్తి, అడపు జై కుమార్, దాసరి క్రాంతి కుమార్,యర్రయ్య, రిజ్వాన,అంగోత్ శ్రీను తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారి 163ని ప్రమాద రహితంగా మార్చాల్లన్నదే నా ముఖ్య ఉద్దేశం

- గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ప్రజలు ప్రమాదాల బారినపడ్డారు

**అక్షర వేదం/హనుమకొండ, జూన్ 11:** జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. బుధవారం జాతీయ రహదారి 163పై స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 5గ్రామాలలో ( నిడిగొండ, చాగల్, ఘనపూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం) మంజూరు అయిన 5 ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నేషనల్ హైవే అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలోపర్యటించి స్థల పరిశీలన చేశారు. అలాగే చిన్నపెండ్యాల గ్రామంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. జాతీయ రహదారి 163 హైదరాబాద్ నుండి భూపాలపట్నం రోడ్డుపైన జనగామ నుండి కరుణాపురం వరకు సరైన రోడ్ సేఫ్టీ చర్యలు తీసుకోకపోవడం వలన అనేక ప్రమాదాలు జరిగాయన్నారు. జాతీయ రహదారి 163 పైన ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి సేఫ్టీ మేజర్స్ తీసుకోవాలని అధికారులను కోరడం జరిగిందని తెలియజేసారు. అందులో భాగంగా సెంట్రల్ లైటింగ్ గ్రామాల వద్ద ఫుటోవర్ బ్రిడ్జిలు మరియు జనగామ నుండి కరుణాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు పూర్తి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గట్కరి గారి కి మరియు నేషనల్ హైవే అధికారులను కోరడం జరిగిందన్నారు. తన విజ్ఞప్తు ల పట్ల స్పందించిన అధికారులు నెల వ్యవధిలోనే చిన్న పెండ్యాల వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి పనులు పూర్తి చేశారన్నారు. నిడిగొండ, చాగల్, ఘనపూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం



గ్రామాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను 5కోట్ల 29లక్షలతో మంజూరు చేసి పనులు ప్రారంభించబోతున్నామని పేర్కొన్నారు. ఆ పనులను ప్రారంభించడానికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మరియు నేషనల్ హైవే అధికారులతో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. చాగల్ నుండి కరుణాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. సర్వీస్ రోడ్డు నిర్మాణానికి 71కోట్ల 60లక్షలతో మంజూరు వచ్చిందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయాని తెలిపారు. రెండవ దశలో చాగల్ నుండి జనగామ వరకు సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించి అతి త్వరలో మంజూరు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. జాతీయ రహదారి 163 పైన ప్రమాదాలను అరికట్టాలని ప్రజలకు మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ భాను ప్రసాద్, టెక్నికల్ ఆఫీసర్ లింగయ్య, R&B EE శ్రీధర్ రెడ్డి, D.E సతీష్ కుమార్ ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# దేశానికి రోల్ మోడల్ కాంగ్రెస్ ప్రభుత్వం

**అక్షర వేదం/హనుమకొండ, జూన్ 11:** సంక్షేమ కార్యక్రమాల అమలు చేస్తూ దేశంలోనే రోల్ మాడల్ గా నిలిచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారంస్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. దేశానికే రోల్ మాడల్ గా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందన్నారు.పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల స్వంత ఇంటి కల సాకారం అవుతుందన్నారు. విప్లవాత్మకమైన పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రికీ అభినందనలు.సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం.13వేల 500కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 3కోట్ల 10లక్షల మందికి ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం.వ్యవసాయ రంగానికి 24గంటల ఉచిత విద్యుత్, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణకు చట్టభద్దత కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..సుప్రీం కోర్టు తీర్పుకు లోబడి అన్ని రాష్ట్రాల కంటే ముందుగా స్పందించి షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్దత కల్పించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని, బీసీ కులగణన జరగాలి, బిసిలకు సామాజిక న్యాయం దక్కాలి అని బీసీ కులగణన చేపట్టాం.జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు అందాలి.బీసీలకు



42శాతం రిజర్వేషన్లకు చట్టభద్దత కల్పించాలని శాసన సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించామన్నారు.తెలంగాణ వల్లనే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త కులగణన చేపడుతోందని, కేంద్రానికి సామాజిక న్యాయం పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 15మందితో కూడిన మంత్రివర్గంలో 4గురు దళిత ఉన్నారు.నాలుగురు మంత్రులతో పాటు శాసనసభ స్పీకర్ కూడా దళితుడే..10ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్కరే దళిత మంత్రి ఉన్నారని, ఉమ్మడి రాష్ట్రంలో కూడా దళితులకు స్థాయిలో ప్రాధాన్యత దక్కలేదని,కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమన్నారు. సామాజిక న్యాయంలో తెలంగాణ దేశానికే రోల్ మాడల్ ప్రధాని బీసీ అయి ఉండి కూడా బిసిలకు ఓరుగబెట్టింది ఏమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ మాట - అంగన్వాడి బాటకు శ్రీకారం

- ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజ

**అక్షర వేదం/జగిత్యాల ( బీర్పూర్) జూన్ 11:** ఐసిడిఎస్ ధర్మపురి ప్రాజెక్టు ఆధ్వర్యంలో బీర్పూర్అమ్మ మాట అంగన్వాడి బాట మండలంలోని నర్సింలపల్లి అంగన్వాడి సెంటర్ లో సూపర్ వైజర్ శైలజ అధ్యక్షతన అమ్మ మాటబి అంగన్వాడి బాటకు శ్రీకారం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా మంత్రి వర్యుల ఆదేశాల మేరకు అంగన్వాడి బడి గంట కొట్టి అంగన్వాడి పాఠశాలను ప్రారంభించడం జరిగింది అని సూపర్వైజర్ తెలిపారు. అనంతరం ప్రీస్కూల్ కు సంబంధించిన మెటీరియల్ అంతా డిస్ప్లే చేసి తల్లులకు ప్రీస్కూలు యొక్క ప్రాముఖ్యతను గురించి అంగన్వాడీ సూపర్వైజర్ శైలజ వివరించారు. పిల్లలు రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు ప్రీస్కూల్ విద్య వారికి ఎంతో ఉపయోగపడుతుందని అన్ని అభివృద్ధి క్షేత్రాలను పిల్లలు చేరుకోగలుగుతారని తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లులు ,పిల్లలు, అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి , రాజ్యలక్ష్మి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష సమావేశం



**అక్షర వేదం/మంథని:జూన్11:** గద్దలపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఎం సిహెచ్ మంథనిలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఎంసి హెచ్ గా మంథనిలో నూతనంగా నియమితులైన స్త్రీల వైద్య నిపుణులు గైకానలజిస్ట్ డా: సోనీ సేవలను వినియోగించు కోవాలని సూచించడం జరిగింది.అలాగే గర్భిణీ ప్రసవాల సంఖ్య పెంచాలని వారు తెలిపారు. అనంతరం వైద్య సిబ్బంది ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు గుద్దలపల్లి పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సృజన్, మాధురి,ఏఎన్ఎంలు,ఎంసి హెచ్ పి,ఏఎస్ హెచ్ ఏలు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ ప్రదేశ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నియామకం

**అక్షర వేదం/మంథని:జూన్ 11:**గుంజపడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు దుదిల్ల శ్రీధర్ బాబు సోదరులు యువ నాయకుడు దుద్దిళ్ళ శ్రీను బాబు కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గుంజపడుగు బస్టాండ్ ఆవరణలో బాణాసంచా పేల్చి స్వీట్ల పంపిణీ చేస్తూ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుంజపడుగు కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొనడం జరిగింది..



# బడిగంటలు మోగే వేళ..సమస్యల గుదిబండ !

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ధ..పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పడ్డాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తము ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ధ పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. 12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూళ్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్ధితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు



బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయో ద్యమంగా సాగాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా.. వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు. విద్యారంగానికి పూర్వ వైభవం కూడా వస్తుంది.

---

# స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూపు

- బిఆర్‌ఎస్ సత్తా చాటుతుందన్న ధీమా

**కరీంనగర్,జూన్11:** స్థానిక ఎన్నికల కోసం బిఆర్‌ఎస్ క్యాడర్ ఎదురు చూస్తోంది. ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తున్నారు. ఇప్పటికైతే పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నా, స్థానిక ఎన్నికల్లో మా÷-రం ప్రభావం చూపుతామని స్థానిక నేతలు ధీమాగా ఉన్నారు. ఉత్తర తెలంగాణ ఎప్పుడూ బిఆర్‌ఎస్‌కు కంచుకోటగా ఉండేది. మెదక్ ఇక చెప్పాల్సిన పనిలేదు. అయితే బిఆర్‌ఎస్ స్వయంకృతం కారణంగా ఆ పార్టీ ఎక్కడా ఉనికి లేకుండా పోతోంది. గత పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తరవాత ఇప్పుడుమరింత ప్రాభవాన్ని కోల్పోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టక పోవడంతో పార్టీ కేడర్‌లో నిస్తేజం ఆవరించింది. ప్రజాందోళనల మాట ఎలా ఉన్నా కనీస కార్యక్రమాలు కూడా సాగడం లేదు. మరో మూడున్నరేళ్ల వరకు దానికి భవిష్యత్ లేనట్లుగానే భావించాలి. కరీంనగర్ మేయర్, జగిత్యాల ఎమ్మెల్యే ఇలా ఒక్కొక్కరుగా బిఆర్‌ఎస్‌ను వీడారు. నిజానికి కరీంనగర్ బీఆర్‌ఎస్‌కి కంచుకోట. టీఆర్‌ఎస్ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికలో సత్తా చాటింది. అంతే కాకుండా కరీంనగర్‌ని, బీఆర్‌ఎస్‌ను విడదీయలేని పరిస్థితి. ఇక్కడ నెగ్గితే తెలంగాణ అంతా పాజిటివ్ ఫలితాలు వస్తాయనే సెంటిమెట్ ఉండేది. 2019 ఎన్నికల నుంచి బీఆర్‌ఎస్ కంచుకోటకి బీటలు వారుతున్నాయి. పార్లమెంటు ఎన్నికలలొ కనీసం పోటీ కూడా ఇవ్వకుండా మూడవ స్థానానికే పరిమితం కావడం గమనార్హం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గులాబీ పార్టీ అనుకూల ఫలితాలు సాధించింది. తెలంగాణ ఉద్యమ సమయంలొ జరిగిన ఉప ఎన్నికలలో గులాబిజెండా రెపరెపలాడింది. తెలంగాణ ఆవిర్భావం తరువాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో క్లీన్‌స్వీప్ చేసింది. స్థానిక



సంస్థల ఎన్నికలలో తొంభై ఐదు శాతానికి పైగా ఫలితాలు సాధించింది. ఈజిల్లాలొ బీఆర్‌ఎస్‌కు ఇక తిరుగులేదన్న సమయంలో 2019 ఎన్నికలలో బిఆర్‌ఎస్ కి మొదటిషాక్ తగిలింది. తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికలలో అనుకూలమైనా ఫలితాలు సాధించలేక పోయింది. కనీసం ఎంపి ఎన్నికలలొ గట్టి పోటి ఇస్తామని నేతలు భావించారు, ఈ ఎన్నికలతొ పార్టీ బలోపేతం అవుతుందని అంచనాలు వేసుకున్నారు. పోటి మాట ఏమో గాని మూడవస్థానానికే పరిమితమై బిఆర్‌ఎస్ శ్రేణులను తీవ్ర నిరాశకి గురి చేసింది. రాష్ట్రంలో ఒకటో రెండో సీట్లు బిఆర్‌ఎస్ గెలిస్తే అది కరీంనగర్‌లోనే గెలుస్తుందని నేతలు భావించారు. కానీ వ్యతిరేక ఫలితాలు వచ్చాయి?ఇక్కడ పార్టీ గట్టిగా ఉన్న కనీసం రెండవ స్థానంలో కూడా నిలబడలేదు. కరీంనగర్ పార్లమెంటు ఫరిధిలో ఏడు అసెంబ్లీలలో ఎక్కడ కూడా పోటీ ఇవ్వలేక పోయింది?. బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో కూడా అదే పరిస్థితి కనిపించింది. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ అసెంబ్లీలొ కనీస ఓట్లు కూడా సాధించలేక పోయింది. మూడవస్థానానికే పరిమితం అయ్యింది. బిఅర్‌ఎస్ ఎమ్మెల్యే ఉన్న హుజురాబాద్ లోకూడా మూడవస్థానానికే పరిమితం అయ్యింది. ఒకప్పుడు క్యాడర్,లీడర్ లతో బలంగా ఉన్న బిఅర్‌ఎస్ ఇప్పుడు మూడవస్థానానికే పరిమితం కావడంతో క్యాడర్ అంతా అయోమయానికి గురి అవుతుంది. అయితే ఇది తాత్కలిక అపజయమేనని,స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా ఏమిటో చూపిస్తామని బిఅర్‌ఎస్ నేతలు అంటున్నారు. ఇప్పటి నుంచే స్థానిక ఎన్నికల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. దేశంలో 75 ఏళ్లలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళు పోరాడిన తెలంగాణ నేల.. బిఆర్‌ఎస్ హయాంలో అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కఠినమైన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో ఆదాయ వనరులను పెంచుకుంటూ 2014 నుంచి 2023 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు.

---

## నేర్పరితనం ఉంటేనే రాణింపు ! (ఆధ్యాత్మికం )

**తిరుమల,జూన్11:** జీవితంలో నేర్పరితనం అవసరం. నేర్పు లేకుంటే మనుగడ సాగించడం కష్టం. ఔషధ సేవనంతో రోగవి ముక్తి పొందవచ్చు. కాని, శత్రు విముక్తికి ఎలాంటి ఉపాయమూ లేదు.'అపకారికి ఉపకారము నెపమెన్నక సేయువాడు నేర్పరి' అన్నాడు సుమతీ శతకకారుడు. అంతటితో శత్రుత్వ నశిస్తుందనలేదు. నేర్పుగా ఎలా జీవించాలో చెప్పాడంతే. నేర్పు అంటే దుష్పరిణామాల నుంచి ఉపాయంగా తప్పించుకోవడం. పాము పడగవిప్పి కాటు వెయ్యాలని మీదకు దూకుతుంటే పాములు పట్టేవాడు ఎలా తప్పించుకుంటాడు? చివరకు పాము తలను దొరకబుచ్చుకుంటాడు... అదీ నేర్పు అంటే ఇలాంటి నేర్పు పొందాల్సిన అవసరం కల్పించే వాడే శత్రువు. మనకు కలిసివచ్చే కాలంలో సిరిసంపదలు, పేరు ప్రఖ్యాతులు వస్తే అకారణ శత్రువులు ఏర్పడతారు. డబ్బుతో పాటే మనలను వ్యతిరేకించే వారు పెరుగుతారు. అసూయాపరులు మనవైపే చూస్తుంటారు. వీరు ఎంత లౌక్యులంటే వారి చూపుల్లో గాని, ప్రవర్తనలోగానీ ఎక్కడా వారి క్షుద్రభావాలు వెల్లడి కావు. పంచదార పలుకులతో మనల్ని ప్రలోభ పెడతారు. పైకి మిత్రులు, ఆత్మీయులు. లోపల అసూయ లావా కుతకుతలాడుతున్న అగ్నిపర్వతాలు. అవకాశం లభిస్తే మొదటి అపకారం వీళ్లే చేస్తారు. చాటున మన గురించి తీవ్రమైన దుష్ప్రచారం చేస్తారు. మనల్ని ఏకాకుల్ని చేయడానికి మిత్ర, బంధువర్గాల్లో మనకున్న మంచి పేరు చెడగొట్టడానికి శతథా యత్నిస్తారు. సోమరిపోతు, నిద్రాప్రియుడు కూడా ఇంట్లోకి పాము ప్రవేశించిందనగానే అప్రమత్తమై వేయికళ్లతో పాము జాడల కోసం వెతుకుతాడు. కనిపించగానే వెర్రి ఆవేశంతో కర్రదెబ్బలు కొడతాడు. ఇక్కడ పామే శత్రువు. దాన్ని చంపకపోతే అది మనల్ని చంపేస్తుంది. అలాగని దానికి నేర్పరితనం కూడా అవసరమే. ఇది ఒంటబట్టిన వారు జీవితంలో నెగ్గుకు రాగలరు.

---

# ప్రాధాన్యం తగ్గుతున్న గ్రంధాలయయులు

- అందుబాటులో కానరాని పుస్తకాలు
- ఇంటర్నెట్ సౌకర్యం పెంచాల్సిందే

**విజయవాడ,జూన్11:** రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా అంతా సెల్‌ఫోన్‌పైనే ఆధారపడుతున్నారు. గూగుల్ ఓపెన్ చేసి చూస్తున్నారు. దీంతో గ్రంథాలయాలను పట్టించుకునే వారు కరువయ్యారు. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. గ్రంథాల పఠనంతోనే మేధస్సు సెరుగుతందని అంటున్నారు. విదేశాల్లో గ్రంథాలయాలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్నిరకాలుగా వాటిని తీర్చి దిద్దుతారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా చిన్న,చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు.అంతెందుకు స్కూళ్ల లో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆయా శాస్త్రాల అధ్యయనంపై నేటి యువత మొగ్గుచూపటం లేదు.తద్వారా సమాజంతో బంధానికి దూరమవుతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ



ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదు వేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమి స్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత'గా పేరు పొందారు. గ్రంథాలయోద్యమం ఎపిలో బాగానే జరిగింది. అనేక ఉద్యమాలకు ఇక్కడ పునాది పడింది.



## మత్తెక్కించేస్తున్న శాలిని పాండే

శాలిని పాండే తరవాత పెద్దగా సినిమాల్లో కనిపించలేదు. బాలీవుడ్‌లో మాత్రం అవకాశాలు దక్కించుకుంటోంది. ఈ మధ్య ఈ అమ్మడు తన ఎక్స్‌పోజింగ్‌తో కుర్రకారును మత్తెక్కిస్తోంది. తాజాగా శాలిని ఫోటోలు హాట్‌హాట్‌గా మారాయి.

# బన్నీ కథతో..ఎన్టీఆర్ సినిమా

### - రూట్ మార్చిన దర్శకుడు త్రివిక్రమ్



ప్రస్తుతం గత కొన్నిరోజులుగా త్రివిక్రమ్ తరువాతి ప్రాజెక్ట్స్ గురించే చర్చ నడుస్తోంది. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్,. త్రివిక్రమ్‌తో ఒక సినిమా చేయాల్సి ఉంది. డైనమిక్ ద్యూ అనే పేరుతో బన్నీ - త్రివిక్రమ్ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు కూడా. ఇక పుష్ప 2 తరువాత.. బన్నీ, అట్లీ సినిమాను ఓకే చేయడంతో పాటు పట్టాలు కూడా ఎక్కించేశాడు. అట్లీ- సినిమా అవ్వడానికి దాదాపు ఏడాది పడుతుంది. ఈలోపు గురూజీ.. ఎప్పటినుంచో వెంకటేష్ తో ఒక సినిమా చేయాలనుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు ఆ సినిమాను పట్టాలెక్కించి పనిలో ఉన్నాడు. ఇక ఇది కాకుండా రామ్ చరణ్ తో కూడా మరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే చరణ్ కు కథ వినిపించడం, ఆయన ఓకే చెప్పడం కూడా జరిగిందట. అయితే చరణ్ తో సినిమా అనేసరికి.. అది బన్నీకి వినిపించిన కథనే అని టాక్ నడిచింది. అందుతున్న సమాచారం ప్రకారం.. చరణ్ కు గురూజీ చెప్పిన కథ బన్నీది కాదట. అది పూర్తిగా వేరని తెలుస్తోంది. ఇక బన్నీకి చెప్పిన కథను త్రివిక్రమ్.. ఎన్టీఆర్ కు చెప్పడానికి రెడీ అయ్యినట్లు- తెలుస్తోంది. అట్లీ- సినిమా తరువాత అయినా త్రివిక్రమ్ సినిమాకు బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా అనే నమ్మకం లేదు. దీంతో బన్నీతో సినిమాను క్యాన్సిల్ చేసుకొని ఆ కథను ఎన్టీఆర్ తో చేయాలని చూస్తున్నాడని టాక్. మైథలాజికల్ జోనర్ కాబట్టి.. ఎన్టీఆర్ బాగా సెట్ అవుతాడని, ఈ కథకు ఎన్టీఆర్ కూడా ఓకే చెప్పేలా ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబోలో అరవింద సమేత లాంటి హిట్ పడింది. ఇప్పుడు ఈ కాంబో రిపీట్ అవుతుంది. ఈ ఏడాదిలోనే గురూజీ.. వెంకటేష్ మూవీని పట్టాలెక్కిస్తాడు. అది వచ్చే ఏడాదికి రిలీజ్ అవుతుంది. దీని తరువాత చరణ్ మూవీ. ఒకవేళ చరణ్ కనుక బిజీగా ఉంటే.. ఎన్టీఆర్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నాడట త్రివిక్రమ్. ఇంకోపక్క ఎన్టీఆర్ .. వార్ 2 ను ముగించి ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా కూడా వచ్చే ఏడాదిలోపు పూర్తి అవుతుంది. ఎన్టీఆర్ కనుక గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. వచ్చే ఏడాదిలోనే ఈ సినిమా పట్టాలెక్కేస్తోంది. మరి ఎన్టీఆర్- త్రివిక్రమ్ కాంబో రిపీట్ అవుతుందో లేదో చూడాలి.



# లేడీ డాన్‌గా అనుష్క

కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్వకత్వంలో రాబోయే 'ఖైదీ 2' పట్టాలెక్కడానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుందట. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా ఉంటాయి. అయితే ఖైదీ 2 చిత్రంలో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు- సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటు-ంది. పాత్ర రగ్గడ్‌గా..రఫ్‌గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. అందుకోసం అనుష్క అదనంగా కష్టపడాల్సి ఉంటు-ంది. లోకేష్ డెన్‌లోకి ప్రవేశిస్తే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకుంటుంది.


## దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి హఠాన్మరణం

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి గుండెపోటుతో కన్నుమూశారు. ఇంట్లో అస్వస్థతకు గురికావడంతో వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతడు గుండెపోటు-తో చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. యజ్ఞం సినిమాకు దర్శకత్వం వహించి సినీ రంగంలోకి ప్రవేశించాడు. బాలకృష్ణ నటించిన వీరభద్ర సినిమాకు దర్శకుడిగా పని చేశారు. సౌఖ్యం, ఆటాడిస్తా, ఎం పిల్లో ఎం పిల్లడో, 'పిల్లా నువ్వు లేని జీవితం', 'తిరగబడరా స్వామి' అనే సినిమాలకు దర్శకత్వం వహించారు.



# ఉస్తాద్ రెగ్యులర్ షూటింగ్

ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రం డబ్బింగ్ పనులు ముగించారు పవన్ కల్యాణ్. ఇప్పుడు ఆయన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ మంగళవారం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో మొదలైంది. పవన్‌కల్యాణ్‌తో పాటు- ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ సాగనుంది. ఈ చిత్రంలో పవన్‌కు జోడీగా శ్రీలీల నటిస్తున్నారు. గతంలో పవన్‌కల్యాణ్‌తో 'గబ్బర్‌సింగ్' లాంటి బ్లాక్‌బస్టర్‌ను తెరకెక్కించిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: అయనంక బోస్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. పవన్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. పవన్ కళ్యాణ్‌తో పాటు- సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్-, లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు.






# రిలీజ్‌కు రెడీ అయిన నిశ్శబ్ద

మనోజ్ కుమార్, ఆశిత రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా నిశ్శబ్ద చిత్రాన్ని శ్రీరిషి సాయి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రమణమూర్తి తంగెళ్లపల్లి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న నిశ్శబ్ద సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మంగళవారం నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర టీజర్ ను హైదరాబాద్‌లో ఘనం గా రిలీజ్ చేశారు. అనంతరం చిత్రబృందం కేక్ కట్ చేసి నిర్మాత శ్రీనివాస్ బర్త్ డే సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో యువ హీరోలు కృష్ణ, సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ 'నిశ్శబ్ద టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా.సినిమా కూడా అంతే బాగుంటు-ంది. త్వరలోనే మా మూవీని థియేటర్స్ లోకి తీసుకొస్తాం. ఇంకా నాలుగైదు ఆసక్తికరమైన మూవీస్ మా ప్రొడక్షన్ నుంచి రాబోతున్నాయి. ప్రస్తుతం ఆ చిత్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి'అని అన్నారు. డైరెక్టర్ రమణమూర్తి తంగెళ్లపల్లి మాట్లాడుతూ 'నిశ్శబ్ద చిత్రాన్ని హారర్‌గా థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నాను. ఈ సినిమా చేసే క్రమంలో ప్రొడ్యూసర్ శ్రీనివాస్ ఎంతో సపోర్ట్ అందించారు. అందరి ఆదరణతో 'నిశ్శబ్ద' సినిమా త్వరలోనే థి యేటర్స్‌లోకి వచ్చి మంచి విజయాన్ని సాధిస్తుందని ఆశిస్తున్నా'అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ని ర్మాత ఎం. సంధ్యారాణి, హీరో మనోజ్ కుమార్, హీరోయిన్ ఆశితరెడ్డి, సూర్య, నాగలక్ష్మిపాల్గొన్నారు.